# <u>చెట్టమ్మా చెట్టమ్మా ...</u>

పల్లవి : చెట్టమ్మా చెట్టమ్మా ప్రగతికి మెట్టూ నీవమ్మా
మా ప్రగతికి మెట్టూ నీవమ్మా ..చెట్టమ్మా

చరణం: పసి పిల్లలకు ఊయలవై
నిత్యం ఊగితి వీవమ్మా ..పసి..
సేద తీరగ శయ్యవు నీవై...
సేద తీరగ శయ్యవు నీవై - సేద తీర్చితివి నీవమ్మా
- సేద తీర్చితివి నీ ..వమ్మా ..చెట్టమ్మా

చరణం: తలుపు ద్వారం నీవై
ఎవరెస్టు శిఖరమై నిలిచేవు ..తలుపు.
కను మూసి ఎరుగనీ సెంట్రీవై...
కను మూసి ఎరుగనీ సెంట్రీవై- నిత్యం కావలి కాసేవు
- నిత్యం కావలి కా..సేవు ..చెట్టమ్మా

చరణం: బడిలో బల్లగ మారి
జ్ఞాన జ్యోతులను పంచేవు ..బడిలో..
అక్షరాలకు అమ్మైనా...
అక్షరాలకు అమ్మైనా - పుస్తకమై నీవు వెలసేవు
- పుస్తకమై నీవు వెల..సేవు ..చెట్టమ్మా

చరణం: మండుటెండలు నీవు భరిస్తూ
వానా గాలి నీవు సహిస్తూ ..మండు.
పాడు గాలిని శ్వాసిస్తూ...
పాడు గాలిని శ్వాసిస్తూ - మంచి గాలిని వదిలేస్తూ
కాలుష్యం తరిమేస్తావు - పర్యావరణం రక్షించేవు
- పర్యావరణం రక్షించేవు ..చెట్టమ్మా

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com

చరణం: బువ్వ బట్టలు అడగవు నీవు
బకెట్టు నీళ్ళు పోస్తే చాలు ..బువ్వ..
పచ్చ పచ్చగా ఎదిగేవు...
పచ్చ పచ్చగా ఎదిగేవు - పందిరి మంచమై నిలిచేవు
- పందిరి మంచమై నిలి..చేవు ..చెట్టమ్మా

చరణం: దిక్కు లేని అమ్మకు నీవు
చల్లని నీడను ఇచ్చేవు ..దిక్కు..
పూలను పండ్లను అందించి...
పూలను పండ్లను అందించి - సుఖ శాంతులను పంచేవు
- సుఖ శాంతులను పం..చేవు ..చెట్టమ్మా

చరణం: చివరి యాత్రకు పాడెగ మారి
శ్మశానానికి చేర్చేవు ..చివరి..
కట్టెను కాల్చగ కట్టెగ మారి...
కట్టెను కాల్చగ కట్టెగ మారి- ఋణానుబంధం తీర్చేవు
- ఋణానుబంధం తీర్చే ..వు ..చెట్టమ్మా

చరణం: తోడుగ ఉండి నీడగ ఉండి
గాలిని ఇచ్చి సేదను తీర్చి ..తోడుగ.
పండ్లను ఇచ్చి పూలిచ్చి...
పండ్లను ఇచ్చి పూలిచ్చి - శరీరమంతా దానం చేసి
శిబినే మించి పోయేవు...
శిబినే మించి పోయేవు - అమృత వర్షిణి నీవమ్మా
- అవనికి దైవం నీవమ్మా

పల్లవి : చెట్టమ్మా చెట్టమ్మా ప్రగతికి మెట్టూ నీవమ్మా
మా ప్రగతికి మెట్టూ నీవమ్మా

పల్లవి : చెట్టమ్మా చెట్టమ్మా అమృత వర్షిణి నీవమ్మా
అవనికి దైవం నీవమ్మా ..చెట్టమ్మా

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com